- సమావేశం నిర్వహించే ముందు బాలల హక్కుల గీతాన్ని ఆలపించాలి.
- సర్పంచ్ హాజరు పట్టిక తీసుకుని హాజరు వేయవలెను.
- సెక్రటరి ముందుగా పూర్వపు మీటింగ్ మినిట్స్ చదివి వినిపిస్తారు, అలాగే తీసుకున్న నిర్ణయాలు మరియు తీర్మానాలు ఎంతవరకు అమలయ్యాయో వాటి స్థితిని వివరిస్తారు.
- సెక్రటరి నేటి అజెండా పాయింట్స్ చదివి ప్రకటిస్తారు. సభ్యులు అదనపు అజెండా పాయింట్స్ ఏమైనా వుంటే వ్యక్తపరుస్తారు.
- ప్రెసిడెంట్ ఒక్కో అజెండా పాయింట్‌ను ప్రవేశపెడుతూ చర్చను సభ్యులతో కొనసాగించేలా చేస్తారు. చివరకు ఆ అజెండా పాయింట్ మీద నిర్ణయం లేదా తీర్మానం వెలువడేలా చేస్తారు. తర్వాత రెండవ అజెండా పాయింట్‌కు వెళ్లవలెను. అలాగే అన్ని అజెండా పాయింట్లను చర్చించవలెను.
- సమావేశ అనంతరం గాని మరో రోజు గాని గవర్నింగ్ బాడీ సభ్యులు మరియు ఫెసిలిటేటర్ ఆధ్వర్యంలో సెక్రటరి మినిట్స్ వ్రాసి బాలల పంచాయితి సభ్యులందరి వద్ద సంతకములు తీసుకొనవలెను.
- సమావేశం జరిగిన తదుపరి రోజుల్లో బాలల పంచాయితి సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు ఆ తీర్మానాలను అమలు చేస్తారు. ఉదా:- ఊరిలో హానికరమైన ప్రదేశాన్ని గుర్తించడం జరిగినది, దానిపై చర్యలు తీసుకోమని గ్రామ పంచాయితి సర్పంచ్‌కు లేదా సెక్రటరికి వినతిపత్రం అందజేయడం.
- బాలలకు సంబంధించిన అంశాలపై ఇంటింటి ప్రచారం చేయడంలో కూడా ఈ బాలల పంచాయితి కీలకపాత్ర పోషిస్తుంది. బడి మానివేసిన బాలలు వుంటే వారికి కౌన్సిలింగ్ చేసి వారిని తిరిగి బడిలో చేర్చేవిధంగా కృషి చేస్తారు.
- బాలల పైన వేధింపులు లేదా దోపిడి సంఘటనలు బాలల పంచాయితి గుర్తించినప్పుడు వాటిపై రక్షణ యంత్రాంగాలను, హెల్ప్‌లైన్ 112, 100, 1098 నంబర్ల ద్వారా ఫిర్యాదు చేయడం ఈ బాలల పంచాయితి సభ్యుల ప్రధానమైన పాత్ర.




- గ్రామం / అర్బన్ వార్డులోని 18 సం॥ల వయసు లోపు ఉన్న బాలబాలికల హక్కులను రక్షించేందుకు నెలకొల్పిన పెద్దల సహకార బృందం. ఈ కమిటీ అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడికకు అనుగుణంగా గ్రామస్థాయిలో బాలల హక్కులను అమలుపరిచే దిశగా కృషి చేస్తుంది. అలాగే బాలలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధించిన శాసనాలలో ఉన్న ప్రయోజనాలను బాలలకు సమర్ధవంతంగా అందేలా చూసే బృందం.
- బాలల రక్షణ కమిటిలో పంచాయితి సర్పంచ్– చైర్‌పర్సన్‌గా, వి.ఆర్.ఒ.–సెక్రటరిగా వ్యవహరిస్తూ స్కూల్ హెడ్ మాస్టర్, అంగన్‌వాడీ టీచర్, ఎ.ఎన్.ఎమ్. ఆషావర్కర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, గ్రామపెద్దలు, డ్వాక్రా సంఘ ప్రతినిధులు, గ్రామ సచివాలయం నుండి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా కార్యదర్శి, వార్డు మెంబర్ / ఎమ్.పి.టి.సి., పంచాయితి సెక్రటరి, డి.సి.పి.యు. ప్రతినిధి, ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు సభ్యులుగా వ్యవహరిస్తారు.
- బాలల రక్షణ కమిటి కనీసం ప్రతి 3 నెలలకు ఒకసారి ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసుకోవాలి.
- బాలల సమస్యలను గుర్తించి పరిష్కారం చేయడం ఈ రక్షణ కమిటి ప్రధాన బాధ్యత. బాలల పంచాయితిలో తీర్మానాలు చేసినప్పుడు వారికి సహకరించడం కూడా ఈ కమిటి బాధ్యత. ఎప్పటికప్పుడు బాలల సంబంధిత అంశాలపై ప్రచారోద్యమాలు నిర్వహించి గ్రామస్థులలో చైతన్యం నింపాలి.



**ఫాదర్ ధామస్ కోషి**
చైర్‌పర్సన్, క్రాఫ్

బాలల కోసం మాట్లాడుదాం, బాలల హక్కుల కోసం కలసి వద్దాం. బాలల స్నేహ గ్రామ/వార్డు దిశగా పయనిద్దాం. బాలలకు నేడు అవసరాలు తీరితేనే భవిష్యత్‌లో మంచి పౌరులుగా చూడగలమనేదే సత్యం. అన్ని విషయాల్లో బాలలను పరిగణనలోకి తీసుకొని విధానాలు లేదా కార్యక్రమాలు చేపట్టాలని, వాళ్ళ ఉత్తమ ప్రయోజనాల మేరకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం స్థానిక ప్రభుత్వాలకు చట్ట పరమైన బాధ్యత ఉంది.

మనం బాలల స్నేహ గ్రామాల దిశగా ఎందుకు పయనించాలంటే ? బాలలు పుట్టుకతోనే పౌరులు. వారికి కూడా కనీస అవసరాలు సమృద్ధిగా అందితేనే మంచిగా జీవించగలుగుతారు. బాల్యంలో బాలలు పెద్దల పైన ఆధారితులని మనం గమనించాలి. ఒకవేళ ఆదరణ, అవసరాలు తీర్చలేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు ఉన్నప్పుడు ఆ లోటును భర్తీ చేయడానికి సంఘ సభ్యులు సిద్ధపడాలి. భవిష్యత్తులో సమాజం బాగుండాలంటే ఇప్పటి పిల్లలు సరిగా పెరగాలి. పేదరికం వల్ల, అనారోగ్యం, పౌష్టికాహారం లేని, సురక్షిత త్రాగునీరు లేని, కల్తీ ఆహారం, సురక్షిత ఇల్లు లేకపోవడం లాంటి దిగువ స్థాయి ప్రమాణాల్లో చాలా కుటుంబాలు సతమతమవుతున్నాయి. బాలల అభిప్రాయాలను, ఉద్దేశ్యాలను కుటుంబములో, పాఠశాలలో, పంచాయితిలో పరిగణనలోకి తీసుకుంటేనే వారి అవసరాలు తీరతాయి. కాని, ప్రస్తుత సమాజములో అది జరగడం లేదు. అందుకే మనం బాలల స్నేహగ్రామాలు తయారుచేయాలి.

కాబట్టి ప్రియమైన ప్రజలారా, కీలక బాగస్వాములారా! దయచేసి మన గ్రామం/వార్డుని స్నేహగ్రామంగా తయారుచేసే యజ్ఞంలో మీరు సైతం మీ భాగస్వామ్యం అందించండి. రాష్ట్ర బాలల హక్కుల వనరుల కేంద్రమైన చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ మోడల్ బాలల స్నేహ గ్రామ / వార్డులను నిర్మిస్తుంది. మీకేదైనా సాంకేతికపరమైన సలహాలు, సూచనల సహకారం కోసం క్రాఫ్ ని సంప్రదించండి.

**CHILD RIGHTS ADVOCACY FOUNDATION - CRAF**
43-79-21, SF4, VASAVI NILAYAM, MOUNIKA VIDYALAYAM ROAD
AJITHSINGHNAGAR, VIJAYAWADA - 15 A.P
email : programdirector@craf.in Ph : 0866 - 2400621

# బాలల స్నేహ గ్రామాల నిర్మాణ దిశగా పయనిద్దాం!



పుట్టే ప్రతి మనిషి బాలలుగానే పుట్టాలి, క్రమేపీ ఎదగాలి, మంచిగా సంపూర్ణ జీవితం జీవించాలి. బాల్యదశలో అంటే 18సం॥ల వయస్సు లోపు మనం అన్నీ నేర్చుకుంటాం – భాష, విద్య, ప్రవర్తన, విలువలు మొదలగునవి. ఆ తర్వాత దశలో మనం నేర్చుకున్న విషయాలను అమలు చేసేలా ప్రవర్తిస్తాం – ఉద్యోగం, పెళ్ళి, పిల్లలు మొదలగునవి. చివరి దశలో బాధ్యతల నుంచి తప్పుకొని విశ్రాంతి తీసుకుంటూ వుంటాం. అయితే, బాల్యం అంటే నేర్చుకునే దశలో మనకు అన్ని అవసరాలు అందుబాటులో వుంటేనే పరిపూర్ణంగా విషయ పరిజ్ఞానం తెలుసుకోగలుగుతాం. కాని, వాస్తవానికి బాలలు అనేక అవసరాలు తీరక, అవరోధాలు ఎదుర్కోవటం వలన మంచి పౌరులుగా అభివృద్ధి చెందలేకపోతున్నారు. కాబట్టి, మన గ్రామాలను మరియు వార్డులను చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ / వార్డు (బాలల స్నేహ గ్రామము / వార్డు) లుగా తయారు చేయాలి.

## చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ మరియు వార్డు అంటే ఏమిటి ?

బాలలు వివక్ష, దోపిడీ మరియు వేధింపుల నుంచి రక్షణ పొంది, వారి సంపూర్ణ హక్కులను (ఆహారం, విద్య, ఆరోగ్యం, గౌరవం, ఆటాపాటా, ఉల్లాసం) పొందుకోగలుగుతారో, బాలల ఆలోచనలు, అభిప్రాయాలు ఎక్కడైతే పరిగణనలోకి తీసుకోగలుగుతారో, ఆ గ్రామము / వార్డు చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అంటారు.


## చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ / వార్డులకు ఉండవలసిన లక్ష్యాలు ఏమిటి ?

1. బాలలు వారికి అందవలసిన కనీస అవసరాలు నాణ్యముగా అందుకోవాలి.
2. బాల అర్హులందరూ కార్యక్రమాలు / పథకములు / ఇతర లబ్దులు పొందుకోవాలి.
3. నిరంతర హక్కుల పర్యవేక్షణ చేయటం వలన బాలల హక్కుల ఉల్లంఘనలు తగ్గిపోవాలి.

## బాలల స్నేహ గ్రామాలు భారతదేశ భవిష్యత్తు!

- కుటుంబములో మగపిల్లాడే పుట్టాలని కోరుకోవడం తప్పు అని ప్రతి వ్యక్తికి అర్ధమయ్యేలా మార్పు తీసుకురావాలి. బాలిక లేదా బాలుడు ఇద్దరూ సమానమేనని అలోచన గ్రామములో ప్రతి ఒక్కరికి ఉండాలి.






- ప్రతి శిశువు జననం, పేరు నమోదు చేస్తేనే వారిని జనాభాలో మనం గుర్తించగలం. ఈ ధృవీకరణ పత్రాలు వారి చిరకాల జీవితమంతా ఉపయోగపడతాయి.


- గ్రామములో ఉన్న బాల బాలికలందరికి అన్నం అందాలి. ఏ ఒక్క బాలురు కూడా పస్తులు పడుకోకూడదు. అలా ఎవరైనా ఉంటే మనం వారికి ఆహారం అందించాలి.





- బాల్యంలో వ్యాధులు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. బాలలకు వచ్చే చిన్న అనారోగ్యానికి కూడా అప్రమత్తమై వారికి వైద్య సేవలు అందించాలి. ముఖ్యంగా టీకాలు అన్నీ వేయించాలి.

- చిన్నపిల్లలు ప్రతి ఒక్కరిని అంగన్‌వాడికి పంపితేనే సమగ్రాభివృద్ధికి పునాది. ఆటపాటలతో చంటిపిల్లలు లోకజ్ఞానం సంపాదిస్తారు. ప్రతి బాలుడు లేదా బాలికను అంగన్‌వాడీకి పంపించాలి.





- బాలలు బడిలో ఉంటేనే అభివృద్ధి చెందుతారు. గ్రామములోని బాలలందరు బడిలోనే ఉండేలా మనం చేయాలి. బడి బయట ఉన్న బాలలను గుర్తించి, వారి సమస్యలు పరిష్కరించి మరల వారు బడికి వెళ్లేలా ఖచ్చితంగా చూడాలి.

- మగపిల్లలకు ఆడపిల్లల పట్ల గౌరవప్రదమైన అభిప్రాయం కలిగేలా చిన్నప్పటినుంచి వారికి మనం అలవాటు చేయాలి. ఆడపిల్లలు మగపిల్లలతో సమానమే అనే విషయాన్ని ఆటల ద్వారా, మాటల ద్వారా మగపిల్లలకు తెలియజేయాలి.





- బాలలకు కేవలం చదువు మాత్రమే ముఖ్యం అనుకోకుండా వారిని ఇతర విషయాలపై ప్రోత్సహించాలి. ఉదా:- పెరటితోటల పెంపకం, ప్రసంగం చేయడం, కథలు రాయడం లాంటివి.

- బాలల ఆటలలో, ఆడపిల్లలు ఆడుకునే ఆటలు, మగపిల్లలు ఆడుకునే ఆటలు అనే వివక్షపూరితమైన మాటలు అనకూడదు. సురక్షితమైన ఆటలు ఏవైనా ఆడపిల్లలు, మగపిల్లలు ఆడుకోవచ్చు. అలాగే వారు కలిసి ఆడుకునేలా ప్రోత్సహించడం మంచిది.






- బాలలకు చిన్నప్పటినుంచే పొదుపు వలన వచ్చే లాభాలను తెలియజేయాలి, వారి తల్లిదండ్రులు బాలల భవిష్యత్తు అవసరాల కోసం ఖచ్చితంగా పొదుపు చేయాలి. ముఖ్యంగా బాలికల కోసం పొదుపు చేయాలి, సుకన్య సమృద్ధి యోజన లాంటి పొదుపు పథకాల్లో నమోదు చేసుకోవాలి.

- నిరర్ధక ఆహార పదార్థాలైన చిప్స్, ఫాస్ట్‌ఫుడ్స్, నూడిల్స్, శీతల పానీయాలు మొదలైన జంక్‌ఫుడ్స్ తినడం వలన బాలలు అనారోగ్యం పాలవుతారు. పిన్న వయసులో స్థూలకాయం, మధుమేహం, గుండెజబ్బు, హైపర్‌టెన్షన్, కాలేయవ్యాధి లాంటివి వస్తాయి. మన గ్రామములోని బాలలందరిని జంక్‌ఫుడ్స్ తినకుండా చేయడమే మన లక్ష్యం.


- బాలలను ఎవరు వేధించినా, దోపిడీ చేసినా క్షమించకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. మనం ఫిర్యాదు చేయకపోతే ఆ నేరస్థులు పలు నేరాలు చేయడానికి అవకాశం ఉంటుంది. బాలలపై నేరాలు జరగకుండా నియంత్రణ చేయాలి, ఒకవేళ అనుకోకుండా బాలలపై నేరం జరిగిపోతే ఖచ్చితంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.





- బాలలకు హానికరమైన ప్రదేశాలు మన గ్రామములో ఉండకుండా చూడాలి. ఉదా:- మూయకుండా ఉంచిన బోరుబావులు, కంచె లేని బావులు లేదా చెరువులు, బడి చుట్టూ పొదలు, వేళ్లాడుతున్న కరెంటు తీగలు మొదలగునవి ఏవైనా గ్రామాల్లో ఉండకుండా చేయాలి.

- కుటుంబములోని హింస ప్రమాదకరం. భార్యాభర్తల మధ్య గొడవలు జరిగితే దాని చెడు ప్రభావం పూర్తిగా బాలలపై ఉంటుంది. ప్రతి తల్లి, తండ్రి బాధ్యతగా ఈ అంశాన్ని గమనించుకొని కుటుంబములో హింస జరగకుండా నివారించుకోవాలి. ఏ కుటుంబములో అయినా గొడవ జరుగుతుంటే ఇరుగు పొరుగువారు దానిని ఆదిలోనే నియంత్రించేలా ప్రయత్నం చేయాలి.



- బాలల కోసం నిర్దేశించిన ప్రభుత్వ పథకాలన్ని (అమ్మఒడి మొదలగునవి) అర్హులైన బాలలందరూ అందుకునేలా చేయాలి. అర్హులైన బాలల తల్లిదండ్రులకు అవగాహన కలిగించి దరఖాస్తు చేసుకునే విధంగా చేయాలి.




- బాలలకు కుటుంబములో, బడిలో, పంచాయితి నిర్ణయాలలో భాగస్వామ్యం ఉండాలి. అందుకు ప్రతి గ్రామంలో బాలల పంచాయితిలు నిర్మించుకోవాలి.
- 30 మందికి తగ్గకుండా బాలబాలికలు బాల పంచాయితిలో వుంటారు. సభ్యుల్లో 50% మంది ఆడపిల్లలు వుండాలి.
- బాల పంచాయితిలో బాలలను సభ్యులుగా తీసుకోవాలంటే వారి వయసు కనీసం 13 నుంచి 18 సం॥ల లోపు వుండాలి. గ్రామంలో వున్న అర్హులైన బాలల్లో చురుకైన వారిని గుర్తించి సభ్యులుగా చేసుకోవాలి.
- గ్రామములో బాలల సంఖ్యను బట్టి మనం బాలల పంచాయితిలు పెట్టుకోవచ్చు. ఉదా:- పైన తెలిపిన వయసులో ఉన్న పిల్లలు 150 మంది ఉంటే ఆ గ్రామములో 5 బాలల పంచాయితిలు నిర్వహించవచ్చు.
- ప్రతి బాలల పంచాయితిలో ఎన్నికలు జరుపుకొని బాలల సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు, ఒక సెక్రటరిని ఎన్నుకొనవలెను.
- ప్రతి నెల బాలల పంచాయితి సమావేశం నిర్వహించవలెను. ముందుగా బాల పంచాయితి ప్రెసిడెంట్ సభ్యులందరికి, సెక్రటరి మరియు మెంబర్స్‌తో కలిసి ఆహ్వాన ప్రతులను ఇంటింటికి వెళ్ళి ఇవ్వవలెను.
- సమావేశములో 30 మంది సభ్యులు గుండ్రంగా కూర్చోవలెను. ప్రతి ఒక్కరికి అందరూ కనపడేవిధంగా ఉంటుంది.